
కేదారినాథ్ మందిరం

# కేదారినాథ్ యాత్ర - జల ప్రళయ బీభత్సం

కేకలతూరి క్రిష్ణయ్య


శ్రీ ఆది శంకరాచార్య సమాధి



## రచయిత కేకలతూరి క్రిష్ణయ్య

రచయిత చిత్తూరు జిల్లాలో పాకాల మండలం, శంఖంపల్లె గ్రామంలో 02.05.1938 వ తేదీన కీర్తిశేషులు నాగమ్మ, పాపయ్య దంపతులకు జన్మించారు. వీరికి రచయిత ఆఖరి ఎనిమిదవ సంతానం. చిన్నతనం నుండి ఎన్నో కష్టనష్టములుకోర్చి వివిధ ప్రాంతాలు తిరిగి హైస్కూలు చదువు 1956లో పూర్తి చేసినారు.

కుటుంబ పరిస్థితుల ప్రభావం వలన 1956 నుండి జీవితం మనుగడకు పోరాటం ఆరంభించి ప్రభుత్వ ఉద్యోగాలు అందుబాటులో ఉన్నా రుచించక హైదరాబాదులో ప్రైవేటు ఇంజనీరింగ్ నిర్మాణ పనులే చేయు కంపెనీలో ఉద్యోగంలో చేరారు. సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ నిర్మాణ పనులలో నిర్విరామ కృషితో, జ్ఞానభివృద్ధిగాంచుతూ, దినదినాభివృద్ధి చెందుతూ ఇంజనీర్ స్థాయికి ఎదిగారు. దేశవిదేశాలలో 50 సంవత్సరములకు పైగా ఎన్నో ప్రాజెక్టులు పూర్తి చేశారు.

అదియును కాక ఉద్యోగంరిత్యా, విహారాయాత్ర రీత్యా దుబాయి, నేపాలు, శ్రీలంక, సింగపూరు, మలేషియా మరియు యూరప్ దేశాలు సందర్శించారు. చిన్నప్పటి నుండి క్రీడానుభవము మెండుగా ఉంది. ఈ విజ్ఞానానికి తన అనుభవరంగం మేళవించి అక్షరరూపం దాల్చితే సమాజానికి ఉపయోగపడుతుందని రచనా వ్యాసంగం ఆరంభించారు. ఇది దైవప్రేరణగా భావించి ఈ క్రింది రచనలు చేశారు.

1. దేశవిదేశీయాత్ర విశేషాలు, 2. భారతీయ యోగ సమ్మేళనం
3. సత్సంగ సంకలనము, 4. విశ్వవిఖ్యాత బలాఢ్యులు (తెలుగు, ఇంగ్లీషు)
5. సృష్టిసమన్వయం-క్రమశిక్షణ, 6. జీవన కెరటాలు
7. జీవన వైవిధ్యం, 8. సర్వే & ఇ.హెచ్.టి. ట్రాన్స్‌మిషన్ లైన్ నిర్మాణము
9. సృష్టి - జనజీవన దర్పణం, 10. పిల్లల పెంపక విజ్ఞానం - పెద్దల బాధ్యత (తెలుగు, ఇంగ్లీషు), 11. కేదారినాథ్ యాత్ర - జల ప్రళయ బీభత్సం

# చార్‌ధామ్ యాత్ర - జలప్రళయ బీభత్సం

రచయిత

కేకలతూరి క్రిష్ణయ్య

చిరునామా :

ఇ.నెం. 8-3-678/46, ప్రగతినగర్,

యూసఫ్‌గూడ, హైదరాబాదు - 500 045.

ఫోన్ నెం. 040-23747172, సెల్ : 09394033678

# చార్‌ధామ్ యాత్ర - జలప్రళయ బీభత్సం

By

**Kekalthuri Krishnaiah**

First Published : August 2013

Pages : 56

Price : Rs. 40/-

Copies : 1000

D.T.P. & Cover Design : **Chandu**
Ph : 93 92 93 50 74

Printed
**Printline Printers**
Himayathnagar, Hyderabad.
Phone : 09346113112

**Copy Rights : Author**

Copies Available with the Author
and
Vishalandra Publishers

## విషయసూచిక


| | |
|---|---|
| 1. రచయిత భావన | 5 |
| 2. కేదార్‌నాథ్ జలప్రళయం | 7 |
| 3. నరకయాతన అనుభవ థీన గాధలు | 7 |
| 4. ప్రత్యక్ష సాక్షి పూజారి దినేశ్ భగ్వాడ్ | 8 |
| 5. సాయిమేఘన, కాకినాడ | 9 |
| 6. దేవేంద్ర శెట్టి, మంత్రాలయం, కర్నూలు | 9 |
| 7. రవి, పేట్ బషీరాబాదు, హైదరాబాద్ | 10 |
| 8. కాసుల అంజయ్య గౌడ్, హైదరాబాద్ | 10 |
| 9. శారద, నరేష్ దంపతులు, ఎమ్మిగనూరు | 11 |
| 10. పురుషోత్తం, మహారాష్ట్ర | 11 |
| 11. గుంటూరు జిల్లా వాసులు, కొల్లిపర మండలం | 12 |
| 12. సత్యలాల్ గౌడ్, ఎల్లారెడ్డి పేట, కరీంనగర్ జిల్లా | 13 |
| 13. యాదమ్మ, బండ్లగూడ | 13 |
| 14. బన్వర్‌లాల్, రాజస్థాన్ | 14 |
| 15. అరుణ్ తివారీ, మధ్యప్రదేశ్ | 15 |
| 16. సత్యనారాయణరావు, ఆర్.సి.ఐ. అధికారి, హైదరాబాద్ | 16 |
| 17. విజేందర్ సింగ్ వేగి | 17 |
| 18. వీరేశ్, ఎమ్మిగనూరు | 18 |
| 19. బాలయ్య శాస్త్రి, విశాఖపట్నం | 18 |
| 20. పద్మావతి, మహాలక్ష్మి, విజయవాడ | 19 |
| 21. ప్రతిభా కులకర్ణి, హైదరాబాద్ | 19 |
| 22. నారాయణ, మల్కాజ్‌గిరి | 20 |
| 23. చార్‌దామ్ ప్రస్తుత పరిస్థితి-మరల యాత్ర సాధ్యమా? | 20 |
| 24. ఉత్తరాఖండ్ పర్యాటక రంగ పరిస్థితి | 21 |
| 25. చార్‌ధామ్ పరిసర గ్రామాల పరిస్థితి | 21 |
| 26. వెళ్ళే ప్రాంతంపై అవగాహనలేమి - పర్యాటక సంస్థల మోసాలు | 22 |
| 27. ట్రావెల్ ఏజెన్సీల స్వార్థం. | 23 |

28. ఇక్కడ యాత్ర ఎవరికి అనుకూలం 23
29. యాభై శాతం యాత్రికు వృద్ధులే 24
30. శృతిమించుతున్న యాత్రా నిర్వాహకుల మోసాలు 24
31. భారీగా పెరుగుతున్న యాత్రికుల సంఖ్య 24
32. పర్యాటకుల భద్రత ఎంతవరకు... 26
33. భద్రతపై నిర్లక్ష్యం 27
34. ఇప్పుడు విపత్తు రక్షణ కేంద్రం పెడతారా? 28
35. కేదార్‌నాథ్‌కు సరస్సుల వల్ల ప్రళయం వచ్చిందా? 28
36. సరస్వతీ నది పుష్కరాలు 30
37. మంచుకొండల్లో ఉష్ణ గుండాలు 31
38. హిమాలయాల్లో వరదలు మానవ తప్పిదాలేనా? 33
39. చిన్న జల విధ్యుత్ ప్రాజెక్టులు 34
40. మట్టి నిండి నదులు పొంగుతున్నాయి. 35
41. అక్రమ కట్టడాలూ కారణమే... 35
42. మౌలిక సదుపాయాల నిర్మాణం 35
43. 'కాగ్' ఏమి చెప్పింది? 36
44. వాతావరణ ముందస్తు హెచ్చరికలు ఎందుకు చేయలేదు. 37
45. జాతీయ విపత్తు నివారణా సంస్థ ఆవిర్భావం 38
46. కేదార్‌నాథ్ ఆలయ చరిత్ర - పటిష్టత 39
47. కన్నడిగులే ప్రధాన పూజారులు 40
48. కొండల మధ్య చార్‌ధామ్ యాత్ర 41
(వెళ్లడం ఎలా, యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, భద్రీనాథ్)
49. తీసుకోవలసిన జాగ్రత్తలు 43
50. ప్రతి ఏడూ యాత్రా సమయాలు 44
51. యాత్రికులు వెంట తీసుకోవలసిన వస్తువులు 44
52. ముఖ్య ప్రదేశాల ఎత్తు, సముద్ర మట్టం నుండి 46
53. చార్‌ధామ్ ప్రయాణ దూరములు 46
54. రోడ్డు మేప్స్ 49
55. కేదార్‌నాథ్ ఆలయదృశ్యములు 50

## రచయిత భావన

ఇటీవల అనగా 2013 జూన్ 16,17వ తేదీలలో చార్ధామ్ యాత్రికల మీద జరిగిన బీభత్సం, కేదార్నాథ్ వరదలు కనీవినీ ఎరుగని, ఊహించని సంఘటనలు చోటు చేసుకున్నాయి. చాలా నరకయాతన అనుభవించారు యాత్రికుల.

హిమవత్పర్వతాలపై గంగ చెలరేగి పోయింది. విజృంభించింది. గంగ దివి నుంచి దిగుతూ సాక్షాత్తు కేధార్నాథ్డి నెత్తిమీదనే కాలుపెట్టినట్లు కనిపిస్తుంది. ఆమె దాటికి హిమవంతుడు కూడా బెదిరిపోయాడు. పర్వత సానువులు కకావికలమయ్యాయి. అలలు ఎగిసిపడ్డాయి. బండలు తుళ్లిపడ్డాయి. పవిత్ర జ్యోతిర్లింగం తప్ప అక్కడేమీ మిగలలేదు. ఆ వెనుకనే వున్న భగవత్పాదులు ఆదిశంకరాచార్యుడి సమాధి కూడా అలాగే వుంది. నెల రోజుల క్రితం అక్షయ తృతీయనాడు వేదమంత్రాల మధ్య ఈ ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. అత్యంత కనులపండువగా సాగిన ఈ కార్యక్రమం అనంతరం భక్తులకు కేధార్నాధుడి దర్శనం మొదలైంది. అప్పటి వరకు మంచుతో కప్పబడి ఉన్న ఈ క్షేత్రం తిరిగి భక్తులతో కళకళలాడింది. అంతలోనే ప్రకృతి విలయానికి విలవిలలాడింది. ఇప్పడు ఇలా మరుభూమిగా మారిపోయింది.

ఆ ప్రళయంలో బతికి ఢిల్లీ చేరిన యాత్రికుల ఆక్రందనలు మిన్నంటాయి. వారం రోజుల పాటు ఎక్కడున్నామో తెలియక, బిక్కుబిక్కుమంటూ గడిపిన క్షణాలే వాళ్ల కళ్ల ముందు భయానకంగా కదలాడాయి. శవాల గుట్టల మధ్య జీవచ్ఛవాల్లా గడిపిన రోజులే వారిని కలవరపెట్టాయి. వారి కష్టాలు వింటే ఎవరికైనా హృదయం ద్రవించక తప్పదు. కళ్ల ముందు విలయాన్ని, అది మిగిల్చిన విషాదాన్నే కాదు, సురక్షితంగా బయటపడేందుకు వారు పడిన యాతనలూ వర్ణనాతీతం. బస్సులు, ఇతర వాహనాలు వరదలో కొట్టుకుపోవడంతో పలువురికి కేవలం కట్టుబట్టలే మిగిలాయి. కళ్ళముందు జరిగిన విలయాన్ని తలచుకోవడానికి భయకంపితులవుతారు. కొందరు బంధువులను కోల్పోతే కొందరు స్నేహితులు, బంధువులు కొట్టుకుపోతుంటే చూడటం ఎంత భయానకంగా ఉంటుందో అనుభవించిన వారికే తెలుస్తుంది. అంతేగాక నీళ్ళులేక, తిండిలేక, చలికి తట్టుకోలేక తమ వారు తమ పక్కనే కిందపడి చనిపోవడం ఎంత మనోవేదన కలిగిస్తుందో అర్థం చేసుకోవచ్చు.

మానవుడు కష్టాల కడలిలో ఈదేటప్పడు శరీరం సహకరించక పోయినా, తినను తిండి లేకపోయినా, తాగను నీరు లేకపోయిన తన ప్రాణం కాపాడుకోవడానికి , కష్టాల నుండి బయటపడడానికి మనిషికి కలిగే ధైర్య, ఓర్పు, నమ్మకం, సంకల్పం ఎంత ధృఢంగా ఉంటాయో కేధార్‌నాథ్ ప్రళయంలో బతికి బయటపడిన వారి అనుభవం వింటే ఎవరికైనా అర్ధమవుతుంది. అంతేగాక మానవులు చేసుకున్న పాపపుణ్యాల ఫలితమేమిటో కూడా తెలిసి వస్తుంది. ధనబలంతో, అధికార బలంతో, అహంకారంతో, వారు సాధించినవి, అనుభవించే వాటిని వారి తెలివితేటలు, సామర్థ్యంతోనే అనుకునేవారికి అధివట్టి భ్రమ అని తెలుసుకుంటారు. సృష్టినంతా ఒక అగోచరశక్తి నడిపిస్తుందని, జీవులందరిని ఆ శక్తే కాపాడుతుండని అర్ధ మవుతుంది. మన పూర్వజన్మ ఫలితమే ఈ మానవజన్మ అనీ, ఇప్పడు మనం అనుభవించే కష్టసుఖాలు, మనం మాన వత్వంతో, దయాగుణంతో చేసే మంచి చెడ్డల ఫలితమే అని అర్ధం చేసు కుంటారు.

ఈ పుస్తకంలో వ్రాసిన కొన్ని సంఘటనలు మనసును కదిలింపజేస్తాయి. తన జీవితం గురించి, దేవుని గురించి, మంచి చెడ్డల గురించి ఆలోచింప జేస్తాయి. దైవ పూజలకన్నా, తీర్ధయాత్రకన్నా ఇతరుల కష్టాల్లో ఆడు కోవడము, ఆకలిగొన్న వారికి ఆకలి తీర్చడం గొప్పవి, విలువైనవని ఆలోచిస్తారు.

కేదార్‌నాథ్ జల ప్రళయంలో స్వయంగా కష్టాలపాలై ప్రాణాలతో బయట పడిన వారు, వాహనాలు, హోటళ్ళు, మనుషులు కొట్టుకుపోతుంటే చూచినవారు, జరిగిన సంఘటనలు విన్నవారు, ఈ పుస్తకమును చదివిన వారు మానవ జీవితం బుద్బుదప్రాయం అనేది అర్ధం చేసుకుంటారు. భవిష్యత్తులో పుణ్యకార్యాలు, ధర్మకార్యములు, ధీనులకు సహాయ సహకారములు అందించాలని ఆలోచిస్తారని నమ్ముతున్నాను. వరదలో కొట్టుకుపోయిన వారు సంపాదించిన ధన కనకాలేవీ వెంబడి తీసుకుపోలేదు, వారు చేసిన పాపపుణ్యాలు తప్ప. జీవించిన వారిని కూడా వారు చేసిన పాపాలే బాధ పెట్టాయి. చేసిన పుణ్యాలే జీవితం కాపాడాయి.

ఈ పుస్తకం చదివిన వారిలో కొంతమందైనా మన జీవితగమ్యం, మానవత్వ విలువలు తెలుసుకొని సమాజానికి ఉపయోగంగా మారితే ఈ పుస్తకం వ్రాసిన ఉద్దేశం నెరవేరినట్లే. చార్‌ధామ్ యాత్రకు బయలుదేరే వారు ఈ పుస్తకం చదవగలిగితే యాత్రలో ఆవస్తలు పడకుండా అవగాహన ఉంటుంది.

**.....రచయిత**

## కేధార్‌నాథ్ జలప్రళయం

ఒక్క రోజులోనే 30 రెట్ల అధిక వర్షపాతం. పోటెత్తిన భాగీరధి, మందాకిని, అలకనందనలు వేల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

ఎప్పుడూ లేని విధంగా ఒక నెలముందే వచ్చిన రుతుపవనాలు వేల మంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్నారు. వారిని రక్షించే సహాయక చర్యలకు కూడా ఇవే వర్షాలు ఆటంకంగా ఇబ్బంది కలిగించాయి. 15,16 జూన్ 2013 తేదీలలో వర్షాలు ఎడతెరిపి లేకుండా కురిసాయి. 17వ తేది హిమాలయాలకు దిగువన ఉన్న ఉత్తర కాశీ, రుద్రప్రయాగ, చమోలితో పాటు మొత్తం ఐదు జిల్లాలను వరదలు ముంచెత్తాయి.

జూన్ 17వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో సాధారణ వర్షపాతం 4.3 మి.మీ. కానీ వరదలు వచ్చిన 17వ తేదీ మాత్రం 133.3 మి.మీ. అంటే 30 రెట్లు అధిక వర్షం పడింది. ఉత్తర కాశీ జిల్లాలో అయితే జూన్ 17వ తేది సాధారణ వర్షపాతం 1.8 మి.మీ. కాగా ఈసారి ఏకంగా 100 రెట్లు ఎక్కువ అంటే 207.4 మి.మీ. వర్షం పడింది. కేదార్‌నాథ్ ఉన్న రుద్రప్రయాగ జిల్లాలో ఆ రోజు సాదారణ వర్షపాతం 8.3 మి.మీ. కాగా . . . 12 రెట్లు అధికంగా అంటే 100.1 మి.మీ వర్షం పడింది. ఉత్తరాఖండ్ మొత్తం ప్రతి జిల్లాలోనూ ఇదే పరిస్థితి.

ఉత్తర కాశీలో వర్షం కారణంగా అలకనంద నదికి, రుద్రప్రయాగ జిల్లాలో వర్షాల కారణంగా మందాకిని నదికి వరదలోచ్చాయి. ఈ వరదల కారణంగా కేదార్‌నాథ్ దిగువ ప్రాంతం తుడిచిపెట్టుకుపోయింది. మందాకిని నదికి ఎగువున ఉన్న సరస్సులో ముందుగానే మంచు పేరుకుపోవడం, భారీ వర్షాల కారణంగా ఆ సరస్సు త్వరగా నిండిపోయి చుట్టు ప్రక్కల ప్రాంతాల్లోకి ప్రవహించడం, ఇవి పెద్ద ఎత్తున వ్యర్థాలను మోసుకొని రావడంతో బురద వరద కేదార్‌నాథ్ పరిసరాలను ముంచెత్తింది.

### నరకయాతన తన అనుభవ ధీనగాధలు

**1. అన్నపూర్ణ, విజయవాడ** : ఈమె ప్రళయాన్ని కళ్ళారా చూసింది. విజయవాడ నుండి ఈమెతో 19 మంది కేదార్‌నాథ్‌కు వెళ్ళారు. ఆలయానికి సుమారు రెండు

కిలోమీటర్లు దూరంలో ఉండగా ఒక్కసారిగా సుమారు 15 అడుగుల ఎత్తులో భారీ స్థాయిలో బురద కెరటం ఆలయాన్ని పరిసర ప్రాంతాల్లోని హోటళ్ళు, దుకాణాలను ముంచెత్తుతూ వస్తూ వుంది. అన్నపూర్ణమ్మ ఏమి చేయాలో తోచక దగ్గరలో ఉన్న ఒక చెట్టు ఎక్కేసింది. ఆమె తేరుకుని చూసే లోపే ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న బురద, వరద నీటితో నిండి పోయాయి. అప్పటి వరకు అక్కడే తిరుగుతున్న వేలమంది భక్తులు కనుమరుగయ్యారు. చాలా మంది వరదలో కొట్టుకుపోవడాన్ని ఆమె కళ్ళారా చూచింది. ఆమెతో ఉన్న 15 మందీ ఆచూకీ లేదు. ఆమె అలాగే మూడు రోజులూ చెట్టు పైనే ఉంది. ఆహారం లేక వర్షపు నీటినే తాగుతూ గడిపింది. చుట్టు పక్కల ఎవరూ లేరు. క్రిందికి దిగాలంటే బురద భయం. మూడవ రోజు అక్కడికి సైన్యం వచ్చింది. ఈమెకు హిందీ, ఇంగ్లీషు భాషలు రావు. ఎలా పిలవాలో తెలియక 'బయ్యా. . . బయ్యా. . .అని పిలవనారంభించింది. కొంతసేపటికి సైనికులు ఆమెను గుర్తించి హెలికాప్టర్‌లో అక్కడి నుండి తరలించారు.

**2. ప్రత్యక్ష సాక్షి ఆలయపూజారి 'దినేశ్‌భగ్వాది' :** ఆయన మాటల్లో . . ."16వ తేది వర్షం మొదలయింది. అదే రోజు రాత్రి కొన్ని ఇళ్ళు కొట్టుకుపోయాయి. నది దాటే రెండు వంతెనలు కూలిపోయాయి. 16న ఉదయం 5 గంటలకు ఇంట్లో నుంచి బయటకి వచ్చాను. కేదార్‌నాథ్ మార్కెట్ పరిసర ప్రాంతాలు మొత్తం తిరిగాను. సరిగ్గా 8.15 గంటలకు ఆలయం ముందు నిలబడ్డాను. నలుదిక్కుల నుండి హాహాకారాలు వినిపించాయి. వచ్చేస్తోంది. . .వచ్చేస్తోంది. . . అన్న అరుపులు వినిపించాయి. నేనుగా ఆయలం లోపలకు వెళ్ళాను. ఆ తర్వాత రెండు, మూడు నిమిషాల్లో చీకటి కమ్ముకుంది. 14 అడుగుల ఎత్తులో ఉండడంతో నా ప్రాణాలు దక్కాయి. నాలాగే మరో 200 మంది ప్రాణాలు దక్కించుకున్నారు. గర్భగుడిలో బురద, మట్టి కింద కనీసం 50 నుండి 100 మంది కూరుకు పోయారు. ఆ సమయంలో ఆలయ ప్రాంగణంలో 200 మంది కన్నా ఎక్కువ మంది ఉన్నారు. మొత్తం 4 నుండి 5 వేల మంది వరకు చనిపోయి ఉంటారు. 500 మందికి పైగా మృతదేహాలను కళ్ళా రా చూశాను. మా కుటుంబంలో ఐదుగురు

మరణించారు. 17 ఏళ్ల నాకుమారుడు కూడా అక్కడే ఇరుక్కుపోయాడు" అన్నాడు.

**3. సాయి మేఘన, కాకినాడ :** ఆమె మాటల్లో . . . కేదార్‌నాథ్‌లోని, బద్రీలో చిక్కుకుపోయాం. అక్కడ లాడ్జిలో పడుకుని ఉంటే ఒక్కసారిగా బురద, నీరు పెద్ద ఎత్తున వచ్చి పడింది. మా అమ్మ. నేను పూర్తిగా మునిగిపోయాం. మా ముఖాల నిండా మట్టి పేరుకు పోయింది. అంతలోనే పెద్ద శబ్దంతో మరో కెరటం వచ్చి మమ్మల్ని పైకి లేపడంలో మాకు ఒక ఊచ అందింది. మేము ఉన్న లాడ్జి క్రమేణా కూలిపోవడం ప్రారంభమైంది. ఒక కిటికీ వచ్చి నాపై పడింది. మరోవైపు వరద వేగం నన్ను ముంచేస్తోంది. అప్పడే. . . " అమ్మా మనం చచ్చిపోతున్నాం. నాకు ఇంకా బతకాలని ఉంది. బాగా చదువు కోవలెనని ఉంది. అని గట్టిగా ఏడ్చాను. ఆ ఊచ వదిలేస్తే అమ్మ కూడా కొట్టుకుపోతుంది. అయినా సరే తన చీర కొంగును నా పైకి విసరి గట్టిగా పట్టుకుని దగ్గరకు లాక్కుంది. ప్రవాహానికి ఎదురీదుతూ లాడ్జిపై అంతస్తులోకి చేరి అక్కడి నుంచి వెంటనే కొండ పైకి దూకాం. ఆ తర్వాత లాడ్జి వరదలో కొట్టుకుపోయింది. మాతో పాటు ప్రాణాలతో కొండ ఎక్కిన ఇద్దరు దంపతులు కొండపై బురదలో కాలుజారి మా కండ్ల ఎదుటే లోయలో పడిపోయారు. నేను ఆలా పడిపోతానేమోనని భయపడిన అమ్మ. . . తన చీరను విప్పి నా నడుముకు కట్టి, నన్ను జాగ్రత్తగా కొండ ఎక్కించింది. మూడు రోజులు కొండలు, గుట్టలు, వాగులు దాటుతూ ప్రయాణించాం. తిండి లేక వాగులో నీటిని తాగాం. మా నోటి నిండా మట్టి నిండి పోయింది. అస్వస్థతకు గురయ్యాం. సైనిక శిబిరానికి వెళ్లిన తర్వాత కష్టాలు తప్పలేదు. సైనికులు మాతో దురుసుగా ప్రవర్తించారు. వరుసలో నిలిపేందుకు కర్రలతో కొట్టారు. తర్వాత హెలికాప్టర్‌లో రిషీకేష్‌కు వచ్చి చేరాం.

**4. దేవేంద్రశెట్టి, మంత్రాలయం, కర్నూలు :** ఆయన మాటల్లో. . . వరద నుంచి బయటపడి గౌరీకుండ్ వద్ద నడుచుకుని వస్తూ ఉండగా కొండ చరియలు విరిగి పడ్డాయి. ఓ బండ పడి నా భార్య తల పగిలింది. ఆమె స్పృహ తప్పి లోయ లోకి పడిపోతుంటే పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పడు మరో బండ వచ్చి నాపై

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2291**

* * *

**Read other books of Kekalathuri Krishnaiah @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Kekalathuri+Krishnaiah&id=65**